స్పీకర్‌పై ప్రతిపక్ష ఎమ్మెల్యేల దాడి హేయం


మైలవరం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్సీ నాయకులు

మైలవరం: శాసన సభలో గౌరవ స్పీకర్ మీద ప్రతిపక్ష ఎమ్మెల్యేలు దాడి చేయడం హేయమైన చర్యని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ అధికార ప్రతినిధి బుర్రి ప్రతాప్, కొండపల్లి అధికార ప్రతినిధి కుమ్మరి నాగరాజు తెలిపారు. మైలవరం ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎస్సీ నాయకులు ప్రతాప్, నాగరాజు మాట్లాడుతూ ఉద్దేశ పూర్వకంగా స్పీకర్‌పై దాడి చేయడం పూర్తిగా చంద్రబాబునాయుడు డైరెక్షన్‌లోనే జరిగిందన్నారు. స్పీకర్ ముఖాన కాగితాలు చించి విసిరివేయడం, ప్లకార్డు అడ్డు పెట్టి దేవాలయంలాంటి అసెంబ్లీలో సమాజం సిగ్గుపడేలా టీడీపీ ఎమ్మెల్యేల తీరు ఉండటం బాధాకరమన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, ఎలిజ మీద దాడి చేయడం.. వెనుకపడిన తరగతులకు సంబంధించిన స్పీకర్‌ను అవమానపర్చడమేనన్నారు. ఇదేనా తన ఎమ్మెల్యేలకు చంద్రబాబు నేర్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై చర్చ జరుగుతుంటే, దాన్ని పక్కన పెట్టేందుకు ప్రణాళిక ప్రకారం దాడి చేశారని ఆరోపించారు. ఎస్సీలపై మాట్లాడే హక్కును చంద్రబాబు పూర్తిగా కోల్పోయారని తెలిపారు. కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వీరమల్ల సుధాకర్, పాండుగల మాజీ సర్పంచ్ బి.రాజా, నాయకులు బి. రవికిశోర్, కోపూరు రాంబాబు, మైలమాల కాంతారావు, మాతాండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి కీలకం

గానుగపాడు(తిరువూరు): విద్యార్థి దశలో పదో తరగతి కీలకమైనదని, మంచి భవిష్యత్తుకు పునాదిగా ఉంటుందని గానుగపాడు సర్పంచి కృష్ణవేణి అన్నారు. మంగళవారం గానుగపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. సర్పంచి మాట్లాడుతూ మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరల్డ్ వాటర్ డే

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల పరిషత్ సభా మందిరంలో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్(టాటా ట్రస్ట్) సహకారంతో వరల్డ్ వాటర్ డే కార్యక్రమం జరిగింది. జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ నీటి దినోత్సవం అనేది ప్రపంచ సమస్యలపై దృష్టి సారించే కార్యక్రమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లాది రాణి, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ శంకరరావు, టాటా ట్రస్టు ప్రతినిధులు వీరబాబు, కామేష్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ కల్యాణి, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీవోఏలు పాల్గొన్నారు.

17 మంది గైర్హాజర్

తోటమూల(గంపలగూడెం): గంపలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రంలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం బోటనీ, లెక్కలు, సివిక్స్ పరీక్షకు 312 మందికిగాను 17 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ కిలారు హనుమంతప్రసాద్, డిపార్ట్‌మెంటల్ అధికారి యోగానందరావు తెలిపారు. కళాశాలలో మాస్ కాపీయింగ్ పాల్పడిన ముగ్గురు సీనియర్ ఇంటర్ విద్యార్థులను డీబార్ చేసినట్లు పేర్కొన్నారు.

చిన్నారుల్లో రక్తహీనత నివారించాలి


కిలేశపురంలో పోషణ్ పక్వాడా ర్యాలీ

కిలేశపురం(ఇబ్రహీంపట్నం): అంగన్‌వాడీలు చిన్నారులు, గర్భిణుల్లో రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలని సర్పంచి కాకి దేవమాత అన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్వాడా జరిగింది. ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం ఇస్తున్న సంపూర్ణ పోషకాహారం అందాలన్నారు. మాతాశిశు మరణాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి మునేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ మల, మూత్ర విసర్జనతో అనారోగ్యం

ఆర్లపాడు(గంపలగూడెం): బహిరంగ మల, మూత్ర విసర్జన పలు రకాల అనారోగ్యాలకు దారితీస్తుందని జాతీయ పారిశుద్ధ్య పర్యవేక్షణ బృందం కో-ఆర్డినేటర్ రాము తెలిపారు. బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ఫేజ్-1లో ఎంపికైన గంపలగూడెం మండలం ఆర్లపాడు, సొబ్బాలలో మంగళవారం రాము నేతృత్వంలో నలుగురు కమిటీ సభ్యులు పర్యటించి పరిస్థితులు సమీక్షించారు. ఆ గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ తీరును పరిశీలించారు. చెత్తనుంచి సందప తయారీ కేంద్రాలను, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. సర్పంచ్ తివేణి, ఎంపీటీసీ సభ్యులు మరియమ్మ, నేతలు వెంకటరెడ్డి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం


విస్సన్నపేట జెడ్పీ హైస్కూల్‌లో రాగిజావ అందిస్తున్న దృశ్యం


జి.కొండూరు ఎంపీయూపీ పాఠశాలలో రాగిజావ పంపిణీ

విస్సన్నపేట: విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాహారాన్ని ప్రభుత్వం అందజేస్తోందని దీనిలో భాగమే రాగిజావ అని ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు మంగళవారం రాగిజావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధుపాటి నాగమల్లీశ్వరి, హెచ్‌ఎం వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. మూడు నాలుగు వార్డుల్లో, తిరుపతమ్మపేట పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ అందజేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, బీసీ నాయకుడు లకుం పవన్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: సంపూర్ణ పోషకాహారంతో విద్యార్థులకు మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, ఎంపీపీ పాలడుగు జోత్స్న అన్నారు. మూలపాడు జెడ్పీ పాఠశాలలో రాగిజావ పంపిణీని ప్రారంభించారు. కొటికలపూడి, తుమ్మలపాలెం, ఫెర్రీ పాఠశాలల్లో ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి రాగజావ అందించారు. కొండపల్లి 8వ వార్డులో కౌన్సిలర్ షీనాబేగం, ఎంఏ బేగ్ ప్రారంభించారు. బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లంకె దేవకుమారి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు నిడుముక్కల శివశంకరరావు, ఎంఈవో పుష్పలత, పీఏసీఎస్ చైర్మన్ మునగాల సాంబశివారెడ్డి, లంకే అంకమోహనరావు, కౌన్సిలర్ నల్లమోతు లక్ష్మీ, సర్పంచులు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

తిరువూరు: జగనన్న గోరుముద్దలో భాగంగా మంగళవారం పాఠశాల విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. తిరువూరు జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఎంపీపీ గద్దల భారతి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, కోకిలంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచి మాధవీలక్ష్మి, విద్యార్థులకు రాగి జావ పంపిణీ ప్రారంభించారు. మల్లేల, ఆంజనేయపురం, కాకర్ల, లక్ష్మీపురం, పెద్దవరం, మునుకుళ్ళ, అక్కపాలెం, తిరువూరు రాజుపేట, ఇందిరాకాలనీ, తోకపల్లి పాఠశాలల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జి.కొండూరు: విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలను రాబట్టవచ్చని భావించిన ప్రభుత్వం రాగిజావ అందిస్తోందని ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన పంపిణీలో సర్పంచ్ మండల అరుణ, ఎంఈఓ వెంకటనరసింహారావు, హెచ్‌ఎం జయరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాచవరం(ఇబ్రహీంపట్నం): కాచవరం ఎంపీపీ పాఠశాలలో సర్పంచి దండుబోయిన రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు రంగస్వామి రాగిజావ విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్‌ఎం అమర్‌నాయక్ పాల్గొన్నారు. కొండపల్లి శ్రామికనగర్ ఎంపీపీ పాఠశాలలో గ్రీనరీ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పోలగంగు రాణి, పాఠశాల కమిటీ చైర్మన్ వేముల రూతు రాగిజావ అందజేశారు.

గంపలగూడెం: మండలంలోని 77 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో రాగిజావ పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యులు శామ్యూల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు. ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంఈవో సోమశేఖర్ నాయక్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

విజయవాడరూరల్: పైడూరుపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన జావ పంపిణీలో సర్పంచి సీతారామయ్య పాల్గొన్నారు. జక్కంపూడి కాలనీలో హైస్కూల్, ఎలిమెంటరీ స్కూల్స్‌లో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బయ్యారపు కల్పన, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ డాక్టర్ రవికిషోర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కె.తాడేపల్లి జెడ్పీ హైస్కూల్, ఎలిమెంటరీ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచి ఉయ్యూరు గోపాలరావు, నేతలు పరికెల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పంపిణీలో జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, సర్పంచ్ మల్లాది రాణి, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, సచివాలయల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరెడ్డి, గోపిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హైస్కూలు హెచ్‌ఎం చిలుకూరి దామోదర్‌రెడ్డి, సీఆర్పీ రమేష్‌లు పాల్గొన్నారు.

ఎ.కొండూరు: మండలంలోని పోలిశెట్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జావ పంపిణీలో పీఏసీఎస్ చైర్మన్ తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ బి.చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయుడు పీ ఎస్ ఎన్ రాజు, సీఈఓ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రాల(మైలవరం): మైలవరం మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో రాగి జావ పంపిణీ చేశారు. చంద్రాలలో ఎంపీడీఓ లక్ష్మీకుమారి విద్యార్థులకు రాగి జావ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గంగాధరరావు, పీఎంసీ చైర్మన్ ఉమామహేశ్వరి, ఆరోగ్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు. పొందుగలలో సర్పంచ్ కోటమ్మ, మాజీ సర్పంచ్ టొంకెన చలపతిరావు, మైలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి రత్నశ్యామ్‌బాబు.. జావ అందజేశారు.

మైలవరం: విద్యార్థుల పరిపూర్ణ ఆరోగ్యంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆగిరిపల్లి: అడవినెక్కలం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పిన్నిబోయిన వీరబాబు పాల్గొన్నారు. ఆగిరిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ కె.వాణి, ఎంఈఓ రత్నకుమార్, ఎంపీటీసీ సభ్యుడు సాదం గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు. ఎస్ఏ పేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు మక్కె వేణుగోపాలరావు, సర్పంచ్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈదులగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ నండూరి భాస్కర్‌ప్రసాద్, హెచ్‌ఎం కె.హరిశరణ్ పాల్గొన్నారు.

ముసునూరు: మండలంలోని చెక్కపల్లి, గుడిపాడు, రమణక్కపేట, ముసునూరు, గోపవరం, కాట్రేనిపాడు జెడ్పీ హైస్కూళ్లలోనూ, లోపూడి యూపీ స్కూల్లోనూ రాగి జావ పంపిణీ కార్యక్రమాలను ఎంపీపీ రాపర్ల కృష్ణకుమారి సుబ్బారావుతో కలిసి జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్ ప్రారంభించారు. కార్యక్రమాల్లో స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పి.స్వరూపరాణి, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆదేశాలతో మహిళ పునర్నియామకం

తిరువూరు: స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన గతంలో పని చేసిన ఒక మహిళను అధికారులు ఇటీవల అకారణంగా తొలగించగా, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో పునర్నియమించారు. ఈ నెల 19న తిరువూరు వచ్చిన ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుంచి సభాస్థలికి వెళ్తుండగా మార్గమధ్యంలో ప్రియాంక తన గోడు వెళ్లబోసుకున్నారు. వెంటనే ఆమె సమస్య పరిష్కరించాలని ముఖ్యమంత్రి.. కలెక్టరును ఆదేశించారు. సోమవారం ప్రియాంకను నగర పంచాయతీ మెప్మా విభాగంలో నియమిస్తూ కలెక్టరు ఉత్తర్వులు జారీ చేయడంతో కమిషనర్ బాలకృష్ణ విధుల్లో చేర్చుకున్నారు. సీఎం ఆదేశాలిచ్చిన 24 గంటల్లో తనకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు లభించడంతో ప్రియాంక హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

రక్తదానం చేయండి

మైలవరం: ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి ప్రాణాపాయంలో ఉన్న వారిని కాపాడాలని ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఎన్టీఆర్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, రెడ్‌క్రాస్ సొసైటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టీవీ రమణరావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.శివహరిప్రసాద్ ప్రసంగించారు. 69 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరినాథరెడ్డి, గూడూరు నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా..

ఇబ్రహీంపట్నం: రామ్‌కో సిమెంట్ వ్యాపారపరంగానే కాకుండా భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని సంస్థ సీనియర్ అధికారి నాగరాజు అన్నారు. ఇబ్రహీంపట్నంలో రామ్‌కో సూపర్ క్రీటీ నూతన టెక్నాలజీపై మంగళవారం కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్మికులకు ఇన్సూరెన్స్, చదువులో ప్రతిభ చూపిన పిల్లల ఉన్నత విద్యకు తోడ్పాటు, ఉద్యోగ అవకాశాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు గిఫ్ట్‌బాక్స్‌లు అందజేశారు. శివానీ ట్రేడర్స్ అధినేత యక్కల శివ, టెక్నికల్ మేనేజర్ రవి, ఇంజినీర్ సాయికుమార్, కల్యాణ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

ముసునూరు: సజ్జలు, జొన్నలు, కొర్రలు, గంటెలు, రాగులు వంటి చిరుధాన్యాల వంటకాలు గర్భిణులకు ఆరోగ్యదాయకమని, రక్తహీనతను తరిమేస్తాయని ఐసీడీఎస్ నూజివీడు సీడీపీఓ ఎస్వై నూరాని పేర్కొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యాన మంగళవారం మండలంలోని చింతలవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడాపక్షోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు, పలు గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు పాదయాత్ర

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం నుంచి వెలగలగూడెం వరకు ఎస్సీ వర్గీకరణపై బీజేపీ చేసిన మోసాన్ని నిరసిస్తూ పాదయాత్ర చేశామని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ అదూరి నాగమల్లేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 3, 4 తేదీల్లో విజయవాడలోని బీజేపీ కార్యాలయం ముట్టడించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల ఎంఎస్పీ ఇన్‌చార్జి మల్లాది రామారావు, మందూరి నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నీటిని దుర్వినియోగం చేయొద్దు


మైలవరం బాలికల వసతి గృహంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి షేక్ శిరీన్

మైలవరం: నీటిని దుర్వినియోగం చేయవద్దని జడ్జి షేక్ శిరీన్ తెలిపారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మంగళవారం మైలవరం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యాన రాజాపేటలోని బాలికల హాస్టల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. జడ్జి షేక్ శిరీన్ మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టు చాలా విలువైనదని చెప్పారు. చెరువులు, నదుల ద్వారా తాగునీరు మొత్తం కలుషితమైందని, 1992లో ఐక్యరాజ్య సమితి మార్చి 22న ప్రపంచ జల దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చిందని, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఈ సదస్సులు ఉపయోగపడతాయన్నారు. సమావేశానికి మైలవరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుద్దవరపు వెంకట్రావు అధ్యక్షత వహించారు. అధ్యక్షురాలు పావులూరి పద్మశ్రీ, హాస్టల్ వార్డెన్ అలివేలు మంగతాయారు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు ప్రారంభం


తిరువూరులో పౌష్టికాహార పక్షోత్సవ ప్రదర్శన

తిరువూరు: తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టులో పౌష్టికాహార పక్షోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. స్థానిక 5వ వార్డులో సీడీపీవో సత్యవతి.. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల ప్రయోజనాలను వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొన్నారు. చిరు ధాన్యాల ఆవశ్యకత తెలుపుతూ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఏసీడీపీవో ఝాన్సీ, సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

స్వయం సహాయ సంఘాలకు వరం .. వైఎస్సార్ ఆసరా


చంద్రాలలో స్వయం సహాయ సంఘాల ర్యాలీ

చంద్రాల(మైలవరం): స్వయం సహాయ సంఘాలకు వరం.. వైఎస్సార్ ఆసరా అని వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు తెలిపారు. మైలవరం మండలం చంద్రాల సచివాలయం ప్రాంగణంలో సర్పంచ్ జ్యోతి అధ్యక్షతన మంగళవారం మూడో విడత వైఎస్సార్ ఆసరా పథకంపై అవగాహన సదస్సు జరిగింది. గంగాధరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు మేలు చేయడానికి మూడోసారి వైఎస్సార్ ఆసరా పథకాన్ని ఈ నెల 25న విడుదల చేయనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలతో గ్రామాల అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి జగన్ భావించి ఆ దిశలో సంఘాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. మూడో విడతగా రూ.78 లక్షలు అక్కాచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేయనున్నారని తెలిపారు. ఎంపీడీఓ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఆసరాతో గేదెలు, గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం, పచ్చళ్ల తయారీ వంటి ఎన్నో చిన్న పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. సీనియారిటీ కలిగిన గ్రూపులకు బ్యాంకుల ద్వారా రూ. 20లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వెలుగు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వయం సహాయక సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఉగాది సంబరాలు


కొండపల్లి క్రాంతి హైస్కూల్‌లో ముందస్తు ఉగాది సంబరాల్లో సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): క్రాంతి హైస్కూల్‌లో ఉగాది ముందస్తు పండగ సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో అలరించారు. వారు ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఫ్యాన్సీ డ్రెస్, డ్రాయింగ్, తెలుగు పాటల పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ మురళీమోహన్ ఉగాది పండుగ విశిష్టత తెలియజేశారు. ఈ కాలంలో వచ్చే వివిధ రకాల వ్యాధుల నివారణకు ఉగాది పచ్చడి ఉపయోగపడుతుందని చెప్పారు. సిబ్బంది పాల్గొన్నారు.

54 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కొణిజెర్ల(గంపలగూడెం): ఒక ఇంట్లో నిల్వ చేసిన 4 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. గంపలగూడెం మండలం కొణిజెర్లలో ఒక ఇంట్లో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేశారన్న సమాచారం అందడంతో సోమవారం రాత్రి విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడి చేశారు. గ్రామంలోని గరికే శివ ఇంటిలో నిర్వహించిన దాడిలో 108 బస్తాల్లో నిల్వ చేసిన 54 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించి స్వాధీనపరచుకున్నట్లు అధికారులు తెలిపారు. దీనిపై 6ఏ, క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తిరువూరు పీడీఎస్ డీటీ నాగరాజు తెలిపారు. బియ్యాన్ని స్థానిక రేషన్ డీలర్ జి. సుమలతకు అప్పగించామన్నారు. దాడిలో విజిలెన్స్ సీఐ వసంత బాలు, దుందిరాలపాడు వీఆర్వో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజలు ఆనందంగా జీవించాలి

ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు



నూజివీడు: ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు నియోజకవర్గ ప్రజలకు మంగళవారం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పర్వదినాన్ని తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు పరిఢవిల్లేలా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. ఉగాది పచ్చడి మాదిరిగానే ప్రజల జీవితం షడ్రుచుల మేళవింపుతో ముందుకు సాగాలని, యువత లక్ష్యాన్ని చేరుకునేలా కృషిచేయాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ప్రతాప్ ఆకాంక్షించారు.

పోషకాహార లోపం లేకుండా ఉండటానికే రాగిజావ



నూజివీడు ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు రాగిజావ అందజేస్తున్న దృశ్యం

నూజివీడు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో పోషకాహార లోపం లేకుండా ఉండటానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాగిజావ అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ అన్నారు. స్థానిక ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు రాగిజావ అందజేశారు. ఆయన మాట్లాడుతూ వారంలో మూడు రోజులు విద్యార్థులకు రాగిజావ అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం భాగవతుల హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమతానగర్‌లో ఉన్న ఎస్‌కేహెచ్ పాఠశాలలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, వార్డు కౌన్సిలర్ శీలం రాము రాగిజావ పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం కొక్కెరగడ్డ సత్యం, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆరోగ్యం

చాట్రాయి: విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బూరుగుగూడెం యూపీ స్కూల్లోని విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొరప్రోలు రామకృష్ణారెడ్డి, గడ్డం నర్సింహరెడ్డి, ములగాల సత్యనారాయణ, తోట ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. పోలవరంలో పీఏసీఎస్ చైర్మన్ చెలికాని బాబ్జి, సర్పంచ్ లక్ష్మి, హెచ్ఎం ఆర్.నాగేశ్వరావు, చాట్రాయిలో సర్పంచ్ దామెర ఉష, ఎంపీటీసీ సభ్యురాలు సంకు శివకుమారి, చనుబండలో సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు దార్ల సోనీ ఆనంద్, చిన్నంపేటలో పీఏసీఎస్ చైర్మన్ వరసా చెన్నారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 39 మంది గైర్హాజరు

నూజివీడు: ఇంటర్ ద్వితీయ సంవత్సరం బోటనీ, గణితం 2ఏ, సివిక్స్ పరీక్షకు మంగళవారం 39 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పట్టణంలోని నాలుగు కేంద్రాల్లో 1410 మంది విద్యార్థులకు 1371 మంది హాజరయ్యారు. మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 340 మందికి 9 మంది, సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో 326 మందికి 9 మంది, శ్రీ శారద కళాశాలలో 429 మందికి 11 మంది, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాలలో 315 మందికి 10 మంది గైర్హాజరయ్యారు.

ఆకాష్‌కు ఉగాది పురస్కారం



ఆకాష్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న నిర్వాహకులు, అతిథులు

నూజివీడు: మల్లెతీగ, నవ్యాంధ్ర రచయితల సంఘం ఆధ్వర్యాన రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అంతర్జాతీయ కవితా దినోత్సవ ఉత్తమకవి, ఉగాది పురస్కారం నూజివీడు పట్టణానికి చెందిన కవి, రచయిత శిఖా ఆకాష్‌కు లభించింది. విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో మంగళవారం ప్రపంచ కవితా దినోత్సవం, ఉగాది ఉత్సవాల్లో భాగంగా ఆకాష్‌కు ఉగాది, ఉత్తమ కవి పురస్కారాలను అందించారు. ఆకాష్‌కి పురస్కారం రావడంపై పలువురు అభినందనలు తెలిపారు.

గొల్లపల్లి రఘునాథస్వామి ఆలయంలో షార్ట్‌టెండర్లకు ఆహ్వానం

నూజివీడు: గొల్లపల్లి రఘునాథస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకల ఏర్పాట్లకు దేవదాయశాఖ పిలిచిన టెండర్లను రద్దు చేసినట్లు ఆలయ ఈవో టి.విశ్వేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ టెండర్లలో భాగంగా పనులకు ఒక్కొక్క టెండర్ మాత్రమే దాఖలవ్వడంతో నిబంధనల ప్రకారం టెండర్ల ప్రక్రియను రద్దు చేశామని పేర్కొన్నారు. మళ్లీ షార్ట్ టెండర్లను పిలిచినట్లు, ఈనెల 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు షార్ట్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఈఓ తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు ఖరారు చేస్తామని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేయాలి



పిళ్లా చరణ్‌కు సత్కారం

నూజివీడు: వైఎస్సార్ సీపీని మరింత బలోపేతానికి క్రిస్టియన్ మైనారిటీ వర్గాలు తోడ్పాటును అందించాలని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్ అన్నారు. నూజివీడు డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ సొసైటీ సంస్థ చైర్మన్ కేటీ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో చరణ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్రిస్టియన్ ఫెలోషిప్ నాయకులు రిచర్డ్, స్టాన్లీ, చంద్రకుమార్, ముసునూరు జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్, వనమా ఏసు, యలమర్తి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి: డ్రోన్ సర్వేతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బూరుగుగూడెంలో డ్రోన్ సర్వేను ఆయన ప్రారంభించారు.